జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
మంగళవారం, జనవరి 6, 2026 పేజీలు: 8







## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



2 లో

# ఇసుక మాఫియాకు..
# అధికారుల వరం

వాగు దోపిడీకి ప్రజా ప్రతినిధుల అభయం..?





- కొత్తపల్లిలో సంఘటిత మాఫియా ఆపరేషను
- జడ్చర్ల నియోజక వర్గం లో ఇసుక అక్రమ తవ్వకాలపై ప్రజా కోపం
- "వాగు తవ్వేది మాఫియానే..మౌనంతో మాఫియాను కాపాడేది అధికారులే..!

మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజక వర్గం మిడ్జిల్ మండల పరిధి, కొత్తపల్లి గ్రామ శివారులోనీ దుందుభి వాగు దోపిడీ దారులకు, మాఫియాకు బంగారు ఘనిగా మారింది. ప్రకృతివనరులపై పేటెంటు తమదే అన్నట్టుగా ఇసుక మాఫియా బహిరంగంగా ఆపరేషన్ నిర్వహిస్తుంటే అక్కడ కనుచూపు మేరలో కుడా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖలు దృష్టి సారించిన పాపాన పోలేదు అంటే ఇదొక సాధారణ అక్రమం కాదొవ్యవస్థే నిశ్శబ్దానికి ఒప్పందం కుదుర్చుకున్న ఘటన!

**వాగు సొత్తు - ప్రజలది కాని లాభం - సిండికేట్ దే!**

వాగు తీరాన ముందుగానే ఏర్పరచుకున్న ఇసుక డంపులొరాత్రికి రాత్రే టిప్పర్ల పరేడొకళ్లముందే జరుగుతున్న చీకటి దందా "వాగు దగ్గర వంశం పోయినాగంగిరెద్దు మాత్రం కొట్టినట్టే!" అనుమతులు లేవు, సేఫ్టీ నిబంధనలు లేవు, పర్యావరణ క్లియరెన్స్ లేదు,కాని ధైర్యం మాత్రం అపారమైందంటో దానికి కారణం అధికారుల నిశ్శబ్దమే కారణం.

**ఇది అధికార వైఫల్యం కాదు అధికార అనుకూలత**

చట్టం నిద్రపోయొ మాఫియా మేల్కొన్న రాత్రి దుందుభి వాగు పక్కనే 30 టిప్పర్లు నిలబడి ఉన్నా ఫిర్యాదు చేయాల్సింది ప్రజలే కానీ అటుగా వెళ్లే శాఖలకి మాత్రం ఏం కనిపించదు! చూడకూడదనుకున్నప్పుడు.

కళ్ళు మూసుకోవడం పరిపాలనైతే ప్రజాస్వామ్యానికి అర్థమేంటి?

జడ్చర్ల నియోజకవర్గంలో ఇసుక మాఫియా బహిరంగ దందా సాగుతున్నా పోలీస్, రెవెన్యూ, మైనింగ్ శాఖలు కళ్లుమూసుకుని

-మిగతా 2లో..

## సైబర్ నేరాల నియంత్రణలో
# మెరుగైన సేవలు


- మహబూబ్‌నగర్ సైబర్ వారియర్స్‌కు డీజీపీ ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు
- రాష్ట్రస్థాయిలో ముగ్గురు కానిస్టేబుళ్లకు దక్కిన గుర్తింపు
- అభినందించిన జిల్లా ఎస్పీ జానకి





## కొల్లాపూర్ మునిసిపల్ కుర్చీ పీఠం
# ఎవరికి దక్కేనో..

-త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్
-ఉత్కంఠతో ఎదురుచూస్తున్న మూడు పార్టీల నేతలు
-మునిసిపల్ ఎన్నికలపై సై అంటున్న మూడు పార్టీలు
-కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పోటీ



-మిగతా 2లో..

కొల్లాపూర్ జనవరి 5 ప్రజా జ్యోతి

మునిసిపల్ పట్టణ కేంద్రంలో కౌన్సిలర్ వార్డులలో ఉన్న పెండింగ్ పనులను ప్రజెంట్ గా జరుగుతున్న పనులను త్వరగా ముగించుకొని ప్రజల సమస్య పైన దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు కౌన్సిలర్ వార్డులలో

# ఇసుక మాఫియాకు అధికారుల వరం

(మొదటిపేజీ తరువాయి)

మౌన వ్రతం చేపట్టినట్టుగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని వాగులో భారీగా ఇసుక డంపులు వేసి, రాత్రివేళ అక్రమ రవాణా కోసం దాదాపు 30 టిప్పర్లు, తవ్వే భారీ యంత్రాలను సిద్ధం చేసి పెట్టడం, ప్రజా వనరుల దోపిడీకి ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. “చట్టం సామాన్యుడికి కత్తి చూపిస్తూ మాఫియాకు చెయ్యెత్తి నమస్కారం చేయడమా.?” అంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే స్పందించకపోవడం రాజకీయ వర్గాల్లోనే చర్చనీయాంశమైంది.

“ప్రజల వాగు కొల్లగొడితేప్రజాప్రతినిధి నోరు మూసుకోవాలా?లేకొ మాఫియాకు రాజకీయ కవర్లా?”అంటూ స్థానికులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.

**అధికారఉరాజకీయ ఆశ్రయం లేకుండా ఈ స్థాయి దందా సాధ్యమా?**


కొత్తపల్లి శివారు దుందుబి నది వాగులో వరుసగా టిప్పర్లు నిలబెట్టడం భారీ ఎక్సావేటర్లు తో తవ్వడండంప్‌లు ముందుగానే నిల్వ చేయడం, ఇవన్నీ చూస్తే ఇది “సామాన్యుల అక్రమ రవాణా” కాదు, “సంఘటిత మాఫియా ఆపరేషను అన్న అభిప్రాయం బలపడుతోంది.

“ఒక్క రైతు గోతిని తవ్వితే కేసులువాగు గుండెల్లో కోత పెట్టినా చర్యలేదేంటి?” అని రైతులు ప్రశ్నిస్తున్నారు. “ఇసుకపై చట్టం కూలీలకేనా.? మాఫియాకు వర్తించదా?”అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**రాజకీయ నాయకుల పాత్ర.? ప్రకటనల్లో ధైర్యంరా నేలమీద మౌనం**

ప్రజలు నష్టపోయే వాగు తవ్వకాలపైపాలనపై ఒత్తిడి తీసుకురావాల్సింది ప్రజాప్రతినిధులే. కాని ఇక్కడ పరిస్థితి “మాఫియా దగ్గర మైక్ మూయించొ ప్రజల ముందు ప్రసంగాలే ఎక్కువ అయ్యాయి.!” ఎన్నికల వేళల్లో అభివృద్ధి వాగ్దానాలు చేస్తారు. అక్రమాల సమయాల్లో ప్రశ్నలకే “సైలెన్సు మంత్రం పాటిస్తారు. ఈ మౌనం ప్రజలకు ఏం చెబుతోంది? వాగు నశిస్తే ఆ ప్రాంత భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. అక్రమ తవ్వకాల వల్ల ప్రవాహ మార్గం దెబ్బతింటుంది, వరద ముప్పు పెరుగుతుంది, భూగర్భ జలాలు పడిపోతాయి, వ్యవసాయం దెబ్బతింటుంది, అప్పటి నష్టానికి బాధ్యత ఎవరిది.? “తవ్విన వారు లాభం తీస్తుళ్తారుౌమిగిలేది ప్రజల కన్నీరు మాత్రమే!” అధికారుల మౌనం,

ప్రజా పాలనపై పెద్ద ప్రశ్నార్థకం. ప్రజల వనరులను దోచుకుంటున్నప్పుడు కాపాడాల్సిన వ్యవస్థనే తలదించుకుంటే అది నిర్లక్ష్యం కాదు, అనుమతి ముఖం మార్చుకున్న రూపం. ప్రజల గళం మాత్రం ఘోషిస్తోంది. “వాగు ప్రజలది మాఫియాది కాదని చెప్పేది ఎవరు.?”



# కొల్లాపూర్ మునిసిపల్ కుర్చీ పీఠం ఎవరికి దక్కేనో..

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సమాచారంమరో వారం, పది రోజుల్లో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కసరత్తు చేస్తుంది. కొల్లాపూర్ మున్సిపల్ కుర్చీ వేట ఎవరికి దక్కుతుందో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న మూడు పార్టీల నేతలు, మునిసిపల్ ఎన్నికల పైన సై అంటున్న మూడు పార్టీల నేతలు నువ్వా నేనా అంటున్న పార్టీలు. కాంగ్రెస్ పార్టీ. బిజెపి పార్టీ.బిఆర్ఎస్ పార్టీలు కొల్లాపూర్ మునిసిపల్ ఎన్నికల్లో రగడ రగడ మారుతున్నగా కొల్లాపూర్.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లాపూర్ నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూడలేకపోతున్న బిజెపి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రెండు పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నారు అని కాంగ్రెస్ పార్టీ వర్గాల నేతల చర్చలు, వచ్చే మునిసిపల్ ఎలక్షన్లో నువ్వా నేనా అంటూ మూడు పార్టీల నుంచి సై అంటున్న కొల్లాపూర్ మునిసిపల్ దృశ్యాలు. బిజెపి. బిఆర్ఎస్. కాంగ్రెస్ మూడు పార్టీలు కొల్లాపూర్ మునిసిపల్ ఎన్నికలలో బరిలో నిలుస్తున్నాయి. మూడు పార్టీలలో కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి కైవాసం చేసుకునేది ఎవరు అనేది స్థానిక ప్రజా ప్రతినిధులకు హార్ట్ ట్రాఫిక్ గా మారినది. కాఫీ హొటల్ దగ్గర బట్టల దుకాణ దగ్గర బిర్యాని హొటల్ దగ్గర చోటే లీడర్ బడే లీడర్ కు ఉక్కిరి బిక్కిరిగా మారిన మున్సిపల్ ఎన్నికలు. ఒకపక్క అధికార పార్టీ నేతలు మంత్రులుఎమ్మెల్యేలు మున్సిపల్ పట్టణ కేంద్రాలలో జరిగే మునిసిపల్ ఎన్నికలకు పట్టణాలలో లీడర్లను అలర్ట్ చేశారు.బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామాలలో మరియు పట్టణ కేంద్రాలలో ఉచిత రేషన్ బియ్యం కరోనా కానుంచి ఉచితంగా రేషన్ బియ్యం బిజెపి ప్రభుత్వం ఇస్తున్నారు. కొల్లాపూర్ కోన్ పుస్తాయే అన్న కొల్లాపూర్ ను కోహినూరు వజ్రం లాగా మెరిపించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎందుకంటే కొల్లాపూర్ పట్టణానికి జాతీయ ఫోర్ వే లైన్ రోడ్లు ఐకాన్ కేబుల్ బ్రిడ్జి ముసలి ముదక అవ్వ తాతలకు ప్రధానమంత్రి యోజన కింద ఇన్సూరెన్స్ గా ప్రతి గ్రామాలలో ప్రధానమంత్రి పథకాల ద్వారా లబ్ధి పొందుతూ ఉన్నారు అంటే అది నరేంద్ర మోడీ పుణ్యశీ కొల్లాపూర్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజలలు లబ్ధి పొందుతున్నారు అని అంటే, భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న మంచి అభివృద్ధి పనులే మునిసిపల్ పట్టణ కేంద్రాలలో జరిగే ఎన్నికలలో మున్సిపల్ కౌన్సిలర్లు గెలిపించే బాధ్యత ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఆశీర్వాదం కార్యకర్త సైనికుడు లాగా పోరాడి కౌన్సిలర్లును గెలిపించుకోవాలి అని మున్సిపల్ కేంద్రాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు లీడర్లు మాటలు మాట్లాడుకుంటూ చర్చలు మొదలయ్యాయి, అనంతరం ఈ పార్టీది ఎలా ఉండగా బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరంలో మున్సిపల్ కేంద్రాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల మనసులు గెలిచి పట్టణ మునిసిపల్ కేంద్రాలలో కౌన్సిలర్లు గెలిపించుకునే బాధ్యత ప్రతి భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తకు ఉన్నది. కార్యకర్త సైనికుడు లాగా మెరుపు మెరిసిన కరెంటు తీగలాగా పట్టణ పరిధిలో జరుగుతున్న మునిసిపల్ ఎలక్షన్ లో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి నిలబడిన ప్రతి కౌన్సిలర్లను గెలిపించుకుంటామని హొటల్ దగ్గర బిర్యానీ హొటల్లో ఫంక్షన్ హాల్ దగ్గర్లో చోటే లీడర్లు బడే లీడర్లు మాట్లాడుకున్న సందర్భాలు చర్చగా మొదలయ్యాయి.

ఇది ఇలా ఉండగా అధికార పార్టీ

ఈ లోపే మున్సిపల్ కార్పొరేషన్లు గెలిపించుకోవడానికి మున్సిపాలిటీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం సమాచారం.ప్రభుత్వాధికారుల దగ్గరలో ఉన్న పనులను పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు సమాచారం.పట్టణాల్లో గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడంపైన అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యేలు సపోర్టు ఉండాలి మరియు స్థానిక కౌన్సిలర్లు త్వరగా పనులు ముగింపు చేసుకోవాలని ప్రభుత్వ సమాచారం. మంత్రులు కూడా దీనిపై దృష్టిపెట్టి పార్టీ కౌన్సిలర్ల నుంచి వస్తున్న ఇలాంటి సమస్యలపై వెంటనే నిధులు విడుదల చేసేలా చర్యలు ఎమ్మెల్యేలు మంత్రులు తీసుకోవాలని ప్రభుత్వం సమాచారం ఇప్పటికే ప్రభుత్వము మునిసిపల్ కౌన్సిలర్లపై కసరత్తు.

మెజార్టీ వార్డులను దక్కించుకోవాలి చర్చలుగా కొనసాగాయి,

మున్సిపాలిటీల పరిధిలో పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని చేపట్టాల్సిన పనులకు శంకుస్థాపనలు చేయాలని మంత్రులు ఎమ్మెల్యేలకు ప్రభుత్వ సమాచారం. పట్టణ ప్రజల నుంచి వస్తున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చర్యలు తీసుకోవాలన్నారు డివిజన్లు వార్డుల్లో రోడ్లు. డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్లు, శానిటేషన్, నల్లా నీళ్లు.ఇలా ప్రజలను నిత్యం ఇబ్బందులు పెడుతున్న సమస్యలను త్వరితగతిన గుర్తించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం అంచనా

ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌చార్జీలు తమ పరిధిలోని పట్టణాలపై ఈ వారం, పది రోజులు ప్రత్యేక దృష్టి పెట్టాలని,డివిజన్లలో, వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సమాచారం.ప్రతి కార్పొరేషన్ మున్సిపాలిటీలో మెజార్టీ వార్డులను కాంగ్రెస్ దక్కించుకునేలా కొల్లాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పటి నుంచే ఇటు పార్టీ బలోపేతంపై మొదలుపెట్టారు అటు ప్రజా సమస్యల పరిష్కారంపైన చొరవ చూపాలని టౌన్ లో ఉన్న చోటే లీడర్ బడే లీడర్లు మంతనాలు. అధికార పార్టీకి

పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను మించి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సీట్లు రావాలి పట్టుదలతో పని చేయాలని కార్యకర్తకు లీడర్ కు మధ్య చర్చలు మొదలయ్యాయి. కౌన్సిలర్ ఫలితాల ఆధారంగానే రాబోయే రోజుల్లో నేతల రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే పరోక్ష సంకేతాలను ఇచ్చినట్టు సమాచారం.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

గద్వాల జనవరి 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు స్వయంగా స్వీకరించారు.బాధితుల సమస్యలను ఎస్పీ సావధానంగా విని,సంబంధిత అర్జీలను స్వీకరించారు.అనంతరం ఆయా ఫిర్యాదులకు సంబంధించిన పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి,బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో నిరంతరం సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల,వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,బాధితులకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటానని తెలిపారు.పోలీస్ స్టేషన్ స్థాయిలో న్యాయం జరగలేదని ఎవరైనా భావిస్తే,నేరుగా తమను కలిసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.భూ వివాదాలు,ఆస్తి తగాదాల విషయంలో చట్టం మరియు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల వివరాలు-భూ వివాదాలకు సంబంధించినవిఉ05,గొడవలకు సంబంధించినవిఉ02,భార్యాభర్తల మధ్య గొడవలుఉ03,ఇతర అంశాలకు సంబంధించినవిఉ01,ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సైబర్ నేరాల నియంత్రణలో మెరుగైన సేవలు



మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సైబర్ నేరాల నియంత్రణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన మహబూబ్‌నగర్ జిల్లా సైబర్ వారియర్ పోలీస్ కానిస్టేబుళ్లకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్‌చార్జ్ శికా గోయల్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి త్రైమాసికానికి ఒకసారి సైబర్ నేరాలపై అవగాహన, బాధితులకు రిఫండ్‌ల సాధనలో ఉత్తమ సేవలు అందించిన టాప్‌ఉ5 సైబర్ వారియర్స్‌ను ఎంపిక చేస్తుండగా, అందులో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

మహబూబ్‌నగర్ రూరల్ పీఎస్‌కు చెందిన పిసిఉ2216 ఎం. మధు గౌడ్ సైబర్ నేరాల్లో రూ.25,000 వరకు నగదు రిఫండ్‌లను అధిక సంఖ్యలో సాధించినందుకు 2025 మూడో త్రైమాసిక లోఎంపికయ్యారు. వన్‌టౌన్ పీఎస్‌కు చెందిన పిసిఉ118 వికాస్ రెడ్డి సైబర్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించినందుకు గాను 2025 మూడో త్రైమాసిక ఎంపికలో నిలిచారు. దేవరకద్ర పీఎస్‌కు చెందిన పిసిఉ2230 శ్రీనివాసులు సైబర్ అవగాహన కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించినందుకు 2025 నాలుగో త్రైమాసిక ఎంపికగా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న సైబర్ వారియర్స్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ప్రజాభిముఖ సేవలు అందించాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల నియంత్రణలో మహబూబ్‌నగర్ పోలీసుల కృషి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల జిల్లా పోలీసు విభాగం హర్షం వ్యక్తం చేసింది.

# గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తా.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి







**కల్వకుర్తి, జనవరి 5 (ప్రజా జ్యోతి)**

గచ్చుబావి శివాలయ పునరుద్ధరణకు నా వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పురాతన శివాలయం నిర్మాణం కొరకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశిథిలావస్థ నుండి ప్రస్తుతం గొప్ప సంకల్పంతో కూడిన పునరుద్ధరణ పనులతో కొత్త రూపాన్ని సంతరించుకుని తరతరాల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిస్తున్న శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు,అనంతరం జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ..గత 50 రోజులుగా గచ్చుబావి శివాలయంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను పరిశీలిస్తున్నామని,నన్ను ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం చేస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆలయం మరియు కోనేరు అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు, "పురాతన దేవాలయాల సంరక్షణతో పాటు ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని కల్వకుర్తి గచ్చుబావి శివాలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేలా అందరం కృషి చేద్దామని తెలుపుతూ,గత 50 రోజులుగా స్వామి సేవలో భాగంగా గచ్చుబావి శివాలయ పునరుద్ధరణ పనులకు ముందుకు వస్తున్న కల్వకుర్తి ప్రజలకు మరియు యువతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు,వారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు. అనంతరంఆలయ కమిటీ సభ్యులు... ఆలయాన్ని సందర్శించి,పునరుద్ధరణ పనులను తన గొప్ప సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. ఆలయఅర్చకులు,గచ్చుబావి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు స్థానిక నాయకులు,యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దదగడలో ఘనంగా గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం





**చిన్నంబావి,జనవరి 05 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం (వీహెచ్ఎన్‌డీ)తో పాటు అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ అండ్ సపోర్ట్ కమిటీ (ఏఎల్ఎంఎస్‌సీ) సమావేశాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.లబ్ధిదారులకు ఒక పూట భోజనం అందించడంతో పాటు టేక్ హెూమ్ రేషన్ (టిహెచ్ఆర్) కింద పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మ, ఉషారాణి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిన్నారుల శారీరక ఎదుగుదల కోసం పౌష్టికాహారం ఎంత కీలకమో వివరించారు.ప్రభుత్వం నుంచి అందుతున్న బాలామృతం, గుడ్లు తదితర పోషక విలువలున్న ఆహార పదార్థాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి గ్రామ నూతన సర్పంచ్ ఉడతల భాస్కర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సెక్రటరీ రాజాబాబు, ఏఎన్ఎం సుజాత మాట్లాడుతూ పిల్లలకు ప్రతినెలా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. కాన్పు అనంతరం చంటి పిల్లల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

# దైవభక్తి పెంపొందాలనే ఉద్దేశంతో మహేష్ యాదవ్ సేవా కార్యక్రమం

**-పెద్ద దగడలో 30 మంది శివదీక్ష భక్తులకు వస్త్రాలు అందజేత**

**చిన్నంబావి,జనవరి 5 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి,మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో శివదీక్ష చేపట్టిన శివ భక్తులకు గ్రామానికి చెందిన చనమోని మహేష్ యాదవ్ దీక్ష వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 30 మంది శివ భక్తులు శివదీక్ష చేపట్టిన సందర్భంగా వారికి ప్రత్యేకంగా వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా శివ భక్తులు మాట్లాడుతూ శివదీక్ష వస్త్రాలను అందజేసిన మహేష్ యాదవ్‌ను అభినందించారు. ఆధునిక యుగంలో హిందూ ధర్మం, హైందవ ధర్మం, సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ప్రజల్లో దైవభక్తి పెంపొందాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్‌కు శివ భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివ భక్తులు బిచ్చలయ్య, గోదా వెంకటేశ్వర్లు, యుగంధర్ గౌడ్, సహదేవుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 05:**

జోగులంబ గద్వాల జిల్లా పూడూరు గ్రామం జడ్పీ.హెచ్.ఎస్ హై స్కూల్ లో గతవారం క్రిందట మధ్యాహ్న భోజనం సరిగా ఉండడం లేదని విద్యార్థులు ఆందోళన చెందిన విషయం తెలిసిందే. అయితే ఇంతకుముందు ఉన్న వంట వారిని తీసివేసి కొత్త వంట వారిని ఏర్పాటు చేయగా సోమవారం రోజున పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ బుజ్జన్న అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శైలజ వారు మధ్యాహ్న భోజనాని పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైనటువంటి భోజనం విద్యార్థులకు అందించాలి మెనూ ప్రకారంగా సక్రమంగా పాటించాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రామన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి



**కొల్లాపూర్ జనవరి 5 ప్రజా జ్యోతి**

శాస్త్రీయ ఆలోచనతో విద్యార్థులు ముందుకు సాగాలి పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్.విద్యార్థి సంఘాలకు ఎన్నికలు ఉంటే విద్యా సంస్థలలో ఫీజుల పెంపు, మౌలిక సదుపాయాలు హాస్టల్స్ సదుపాయాలు విద్యార్థినుల సమస్యలు సైద్ధాంతిక అంశాలపై చర్చ జరిగి సమస్యలు పరిష్కారం అవుతాయిసామాజిక అభివృద్ధికి ఆటంకంగా ఉన్న డ్రగ్స్,సోషల్ మీడియా లాంటి అంశాలపై చర్చలు కులం,మతం,దేశ అభివృద్ధి రాజ్యాంగ పరిరక్షణ లాంటి చర్చలు నిరంతరం జరుగుతాయని విద్యార్థులు రాజకీయాల్లో రాణిస్తారని తెలిపారు.విద్యార్థులు రాజకీయాల్లోకి వస్తే,అప్పుడే రాజకీయ వ్యవస్థలో అభివృద్ధి,ప్రజాసేవ చేసే రాజకీయాలు వుంటాయి సోమవారం కొల్లాపూర్ పట్టణంలోని పీజీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయాలు విద్యార్థి సంఘాల పాత్ర అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ పియు అధ్యక్షులు బత్తిని రాము,పిజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పొలోనియస్ మాట్లాడారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు,ఎం.ఆది, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి తార సింగ్, ఎస్ఎఫ్ఐ నేతలు శివ,విలాస్,సతీష్,శివ రమేష్, రేణుక,మమత,లక్ష్మ,రాజారాం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టి.జి.ఓ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.జి.ఓ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, టి.జి.ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్, టి.జి.ఓ జిల్లా అధ్యక్షులు విజయ్, సెక్రటరీ వరప్రసాద్, ట్రెజరర్. టైటస్ పాల్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి నవీన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, టి.జి.ఓ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గెజిటెడ్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అదే విధంగా కలెక్టర్ జిల్లా వికలాంగుల జే.ఏ.సి క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు.



# 7వ చిన్న నీటి వనరుల గణనను జనవరి 15లోగా పూర్తి చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి
- ఆశించిన స్థాయిలో ప్రగతి లేదని అసంతృప్తి
- అధికారులకు తక్షణ చర్యలపై ఆదేశాలు



**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

7వ చిన్న నీటి వనరుల గణనను ఈ నెల 15లోగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారులు, తహశీల్దార్‌లు, ఎంసీపీఓలు, ఎంఫిడిఓలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో చిన్న నీటి వనరుల గణన ప్రగతిని సమీక్షించిన కలెక్టర్, మహబూబ్‌నగర్ జిల్లాలో గణన పనులు ఆశించిన స్థాయిలో లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం జిల్లాలో కేవలం 20 శాతం గ్రామాల్లో మాత్రమే గణన పూర్తయిందని, జనవరి 15లోగా శాతానికి శాతం సర్వేను ఆన్‌లైన్‌లో ఖాయంగా పూర్తి చేసేలా క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు, జీపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి గణన పురోగతిని సమీక్షించి తక్షణ ఆదేశాలు జారీ చేయాలని వెబెక్స్ ద్వారా సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, ఆర్‌డీఓ నవీన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గద్వాలలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కాపాడాలి

## –జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం




**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 05:**

సోమవారం రోజున ప్రజావాణిలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ వారు జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ..గద్వాల జిల్లాలో అనేకచోట్ల ఉన్నటువంటి ప్రభుత్వ భూములను కొందరు రాజకీయ అండతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని తెలంగాణ ప్రజాఫ్రంట్ పౌర హక్కుల సంఘ

జిల్లాలో ఉన్నటువంటి చాలా భూములను రాజకీయ అధికారులు అండతో అనేక చోట్ల ప్రభుత్వ భూములను కబ్జా చేశారు వాటిని ప్రజలకుఅవసరమైనటువంటి వాటికి ఉపయోగించకుండా ప్రభుత్వం కబ్జాదారుల వత్తాస్ పలకడం అనేది చాలా సిగ్గుచేటు ఈప్రభుత్వ భూములను కబ్జాదారుల పేరు పైన తప్పుడు పత్రాలు సృష్టించడంలో అధికార యంత్రాంగం కూడా కుమ్మక్కాయయని ఇట్టి కబ్జాదారులు వారికి వత్తాసుపలుకుతున్నటువంటి అధికారుల పైన కఠినమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆధీనంలోకి ప్రభుత్వ భూములు తిరిగి తీసుకురావాలని. ఈ కార్యక్రమంలో శంకర ప్రభాకర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సుభాన్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, నాగన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు,రత్నం తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి రాజు,దరేన్న.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపాలిటీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ మాయని**
**కొత్త పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**కల్వకుర్తి, జనవరి 5 (ప్రజా జ్యోతి):**


తెలంగాణ వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సన్నాహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఎన్నికల ముందు దొంగ హామీలు ఇచ్చి 2 సంవత్సరాల పాలన పూర్తయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ స్థానిక మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమైన కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను ఇండ్ల ముందలకు వస్తే విద్యార్థుల ఐదు లక్షల భరోసా కార్డులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధాప్య పెన్షనర్లు, నిరుద్యోగులు, రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ అందక చనిపోతున్న విశ్రాంత ఉద్యోగులు, షాదీ ముబారక్లు, కళ్యాణలక్ష్ములు, మహిళలకు స్కూటీలు, రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, అసంపూర్తిగా రోడ్లు వంటి ఎన్నో అమలు కానీ హామీలపై ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ నాయకులను, అభ్యర్థులను నిలదీయాల్సిందిగా అలాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను బోల్తా కొట్టిస్తూ ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్పాలని, యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అమలు కాని హామీల ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ విషయంలో ప్రజలు తప్పకుండా ప్రశ్నిస్తారని ఈ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించడం వారు తెలియజేశారు.




# నర్వ మండల ఎంపీడీవోగా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్

**నర్వ జనవరి 5 ప్రజా జ్యోతి**

నాలుగు వారాల కాలపరిమితికి నేడు అధికారికంగా విధులు స్వీకరించారు. ఎస్పిరేషనల్ ప్రోగ్రాం ప్రోగ్రాం బ్లాక్ లో భాగంగా నర్వ మండలశీ ఎంపికైన సందర్భంగా నర్వ మండల అభివృద్ధి కొరకై జిల్లా అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ కలెక్టర్ గారిని నర్వ మండలానికి ఎంపీడీవో గా నాలుగు వారాల కాలపరిమితికి గాను నియమించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు , అందుకు గాను ట్రైనీ కలెక్టర్ గారు మాట్లాడుతూ, నర్వ మండలంలో పారిశుధ్య నిర్వహణ, మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. నాలుగు వారాల వ్యవధిలో మండల పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.మండల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నర్వ మండల అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.



# తహసిల్దారుకు దళితుల ఫిర్యాదు

## పెండింగ్ మోటివేషన్ను ఆపాలని డిమాండ్



**సర్వ జనవరి 5 ప్రజా జ్యోతి**

70 ఏళ్ల క్రితం దళిత కులస్తులకు. మన్యం భూమి పంపిణీ చేసిన అట్టి భూమిని భూమి పెండింగ్ మోటివేషన్ ఆపాలని కోరుతూ సోమవారం నర్వ తాసిల్దార్ మల్లారెడ్డికి నర్వ గ్రామానికి చెందిన దళిత కులస్తులు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కన పల్లె శివారులోని సర్వే నెంబరు 112 లో గత 70 ఏళ్ల క్రితం అప్పట్లో దళితుల దళిత కులాల పెద్దమనుషులకు కులక్కాయ్ కంకిందా అందరు చేసుకుని బతకాలని ఆలోచనతో మాదిగ పెద్దమనుషుల కొందరి పేరిట అందరికీ కలిపి 12 ఎకరాల ప్రభుత్వ వ్యవసాయ భూమిని మీది గేరి, కింది గేరి, కట్ట గేరిలకు మూడు ఎకరాల చొప్పున అప్పటి పెద్ద మనుషులు ముగ్గిరి పైన పట్టా చేసుకున్నారు, అట్టి వ్యవసాయ భూమిని అప్పట్లో పెద్దలు అట్టి పొలంలో జొన్నలు, సజ్జలు. కొర్రలు పండించి ప్రతి ఇంటికి ఇన్ని పంచుకొని అప్పట్లో పబ్బం గడుపుకునేవారు, అదే భూమిని 15 ఏళ్ల నుండి నుండి దళిత కులానికి సంబంధించిన వారు వంతుల వారిగా సాగు చేసుకుంటూ సంవత్సరము ఒకరు చొప్పున ఇప్పటివరకు కాస్తు చేసుకుంటూ ఉన్నారు. మాదిగ కులస్తులందరికీ కలిపి ఉన్నటువంటి ఈ ఉమ్మడి భూమిని అప్పటి పెద్ద మనుషులైనటువంటి పట్టాదారు వారసులు, అందరూ కాకుండా కొందరు మాత్రమే గుర్తు చప్పుడు కాకుండా అధికారులతో కుమ్మక్కై తామే వారసులం అంటూ తప్పుడు ధృవపత్రాలను సృష్టించి అట్టి భూములకు తామే వారసులం అంటూ ఎవరికి తెలవకుండా పట్టా చేసుకునేందుకు సిద్ధమైన విషయం తెలిసి అలా ఎలా ఒక్కరిపై ఎలా పట్టా చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేస్తూ దళిత కులస్తుల అందరు కలిసి నర్వ తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్కు, ఆర్డీవోలకు ఫిర్యాదులను చేశారు,

# పట్టణ ప్రజల కల నెరవేర్చిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## -కేసరి సముద్రం అలుగు బ్రిడ్జి నిర్మాణానికి పదికోట్లు మంజూరు
## -హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**నాగర్ కర్నూల్ : జనవరి 05ప్రజా జ్యోతి**

ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి కృషితో నాగర్ కర్నూల్ కేసరి సముద్రం(ట్యాంకుబండ్) అలుగుఎండబెట్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి పది కోట్ల రూపాయలు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసింది. ఎన్నో ఏండ్లుగా బ్రిడ్జి ఇరుకుగా ఉండి నుంచి ఒక వాహనం వస్తే ఇంకో వాహనం వెళ్లలేని పరిస్థితి ఉండడం,వానకాలంలో చెరువు అలుగు పారితే దాటలేని పరిస్థితి ఉండడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.నియోజకవర్గ ప్రజలు గత పాలకులకు ఎన్నో సందర్భాలలో బ్రిడ్జి నిర్మాణంచేపట్టాలని విన్నవించుకున్నా చూసి చూడనట్టు వదిలేసి పట్టించుకొని వైనం.రాజేష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి నియోజకవర్గంతో పాటునాగర్ కర్నూల్ పట్టణంలో కూడ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతూ జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.అందులో భాగంగానే ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణం ఎండబెట్ల దగ్గర 10 కోట్ల రూపాయలతో అలుగు పై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.ఇందుకుగాను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సంభందిత శాఖమంత్రికి,సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# మద్యం నియంత్రణ విప్లవం మాటల్లోనేనా..?






**జడ్చర్ల, జనవరి 05 ప్రజా జ్యోతి**

జడ్చర్ల పరిసరాల్లో మద్యం వ్యాపారం నియంత్రణ తప్పి దూసుకుపోతుంది. చట్టాలు ఉన్నాయే కాని, అమలు మాత్రం కాగితాల వరకే. పగలు రాత్రి తేడా లేకుండా గ్రామాల గుమ్మాల్లోకి మద్యం సీసాలు చేరుతుండగా, ప్రభుత్వ హెచ్చరికలు వ్యాపారులను కడదే కదలించడం లేదు. ఎమ్మార్పీ ధరల మాట పక్కన పెట్టి, “ఇష్టం వచ్చిన ధరుఇష్టం వచ్చిన విధానం” అన్నట్టే అమ్మకాలు సాగుతున్నాయి.ఈ పరిస్థితుల్లో సాధారణ కుటుంబాల ఖర్చులు అదుపు తప్పుతున్నాయి. అప్పులు పెరుగుతున్నాయి. కుటుంబాల్లో గొడవలు తీవ్రం అవుతున్నాయి. అయినా నియంత్రణ చేపట్టాల్సిన అధికార యంత్రాంగం మాత్రం ఎందుకో మౌనమే ఎంచుకుంది. “అక్రమ లాభాల్లో కొందరు విప్లవం చేస్తుంటే, మద్యం నియంత్రణలో ఎప్పుడు విప్లవం?” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామాల దృశ్యం మరింత కలవరపెడుతోంది. ఇళ్ల పక్కనే, దేవాలయాల దగ్గరే, పాఠశాలల అంచులకే బెల్ట్ షాపులు వరుసగా కనిపిస్తున్నాయి. ఆటోలు నేరుగా సరఫరా చేస్తూ, ఒకప్పుడు దాక్కుని నడిచిన దుకాణాలు ఇప్పుడు బహిరంగంగానే అధికారిక దుకాణాల్లా వ్యవహరిస్తున్నాయి. బ్రాండ్ లేదని చెప్పి వేరే సీసాలు బలవంతంగా అమ్మడం, పైగా అధిక ధరలు వసూలు చేయడం నిత్యకృత్యమైపోయింది.దీంతో గ్రామాల ఆర్థిక వ్యవస్థ సడలిపోతోంది. సంపాదనలో పెద్ద భాగం మద్యం మీదే కరిగిపోతుండటంతో పిల్లల చదువు, ఇంటి అవసరాలు రెండో స్థానానికి జారిపోయాయి. ఆరోగ్య సమస్యలు పెరిగినా పట్టించుకునే వారు లేరు. మద్యం మాఫియా లాభాలు గుట్టలుగా పేరుకుపోతుంటే, గ్రామ కుటుంబాలు మాత్రం అప్పుల భారంతో కుంగిపోతున్నాయి. ఇటీవల ప్రజా జ్యోతి ప్రచురించిన “జడ్చర్లలో బెల్ట్ మాఫియా” కథనంపై స్పందించిన రాజాపూర్‌కు చెందిన యువకుడు ఆదిత్యతో పాటు గ్రామస్తుల బృందం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయిని కలిసి ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ అధికారులు అక్రమ సరఫరాలపై కళ్లుమూసుకుని కూర్చున్నారని వారు ఆరోపిస్తూ, “గ్రామాల నాశనాన్ని ఆపాలంటే వెంటనే చర్యలు తీసుకోవాలి” అని విజ్ఞప్తి చేశారు.

## హెూంగార్డ్ అధికారులు ఇన్సూరెన్స్ కవరేజ్ ప్లాన్ తీసుకోవాలి

### -జిల్లా ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్

**నాగర్ కర్నూల్ : జనవరి 05 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలోని హెూంగార్డ్ అధికారులుయాక్సిస్ బ్యాంకులో ఖాతా కలిగి ఉండి వాళ్లు ఇచ్చే ఇన్సూరెన్స్ కవరేజీ ప్లాన్ ను తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.ఈ కవరేజ్ ప్లాన్లో 11 వేల రూపాయలు సంవత్సరానికి ఒకసారి కడితే మీ ఇద్దరికీ మరియు మీకు ఉన్న ఇద్దరు పిల్లలకి ఈ కవరేజ్ ప్లాన్ చెందుతుందని,మీకు అనుకోకుండా ఏమైనా జరిగినా,మీ పిల్లలకు అనుకోకుండా ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినా33 లక్షలవరకు కవరేజ్ ప్లాన్ ఉంటుందని కావున అందరు గమనించి ఈ ప్లాన్ తీసుకోవాలన్నారు. జిల్లా హెూంగార్డ్ అధికారులు ఇప్పటివరకునలుగురు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్నారని వారిని హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ప్లాన్ బాండ్లనుఇచ్చి ప్రశంసించారు,ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ జి.అనిల్ కుమార్,ఎంటిఓ,ఆర్ఐ,హెూంగార్డ్ ఇన్చార్జి రాఘవరావు,ఆర్ ఎస్ఐ గౌస్ పాషా,ఆర్ హెచ్ సి.వెంకటనారాయణతో పాటు హెూంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.



# హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

### -మహిళల భద్రతే షీ టీమ్ లక్ష్యం
### -షీ టీమ్ ఇంచార్జి ఎస్.ఐ విజయలక్ష్మి

నాగర్ కర్నూల్ : 05 జనవరిప్రజా జ్యోతి

హద్దుమీరితే కఠినచర్యలు తప్పవని షీ -టీమ్ఎస్.ఐ విజయలక్ష్మి హెచ్చరించారు.నాగర్కర్నూల్మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలోని గీతాంజలి కళాశాలలో షీ టీం,సైబర్ క్రైమ్,ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ ఇంచార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు,బాలికలపై జరిగే ఈవ్-టీజింగ్,స్టాకింగ్,ర్యాగింగ్,ఆన్ లైన్‌వేధింపులు,అసభ్య ప్రవర్తన,బెదిరింపులపై షీ-టీమ్స్ వెంటనే స్పందిస్తుందన్నారు.మహిళలుభయంలేకుండా,స్వేచ్ఛగా జీవించేందుకు సురక్షిత వాతావరణం కల్పించడమే షీ-టీమ్స్ లక్ష్యమని అన్నారు.సహాయం కోసం డయల్ 100 లేదా8712657676 కు కాల్ చేయవచ్చని,ఫిర్యాదు గోప్యంగా ఉంచి తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.మహిళల భద్రత పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత స్పష్టం చేశారు.అనంతరం సైబర్ క్రైమ్ ఎస్ ఐ రమాదేవి స్టే సేఫ్ గురుంచి మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు,ఆన్లైన్ క్రైమ్ లకు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి సహాయాన్నిపొందవవచ్చన్నారు.ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్.ఐ రజిత మాట్లాడుతూ జిల్లాలో హ్యూమన్ ట్రాఫికింగ్ వ్యవస్థ పనిచేస్తుంది,ఉద్యోగం ఇస్తాం అని చెప్పి అనుమతి లేకుండా మనుషులను బలవంతంగా తీస్కెళ్ళి అమ్మేయడం,లేదంటే అవయవాలు తీసుకోవడం ఇలా చాలామోసాలు జరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని,భరోసాభరోసా కో-ఆర్డినేటర్ శ్రీలత భరోసా కేంద్రాలసేవలు వివరిస్తూ భరోసా సెంటర్‌లో మహిళలు, పిల్లల నేర బాధితులకు ఒకే చోట అన్ని సేవలుఅందుబాటులో ఉన్నాయని లైంగిక వేధింపులు,ఫోక్సో కేసుల్లో భయంలేని వాతావరణంలో సహాయం పొందవచ్చని,బాధితుల గోప్యతకు,భద్రతకు అధిక ప్రాధాన్యత ఉంటుందని విక్టిమ్ కంపెన్సేషన్ ఫండ్,పునరావాసం,విద్య,ఆరోగ్య సహాయం అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సభ్యుడు రవి,షీ టీం సభ్యులు వెంకటయ్య,వెంకట్,కళాశాల ప్రిన్సిపాల్ శరత్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




## సదరం క్యాంపు భవనానికి స్థల పరిశీలన



**నాగర్ కర్నూల్ : జనవరి 05 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రతినెల నిర్వహించే సదరం శిబిరాల కొరకు కార్యాలయ భవన స్థల పరిశీలనను సోమవారం అదనపు జిల్లా కలెక్టర్ దేవ సహాయం,గ్రామీణ అభివృద్ధి జిల్లా అధికారి ఓబులేష్,పంచాయత్ రాజ్ ఈ.ఈ కేంచే విజయ్ కుమార్ ఆసుపత్రి అధికారులు ప్రత్యేకంగా పరిశీలించారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రస్తుతం నిర్వహిస్తున్న భవన గదులు,ఇతర ఖాలి స్థలం,ఫర్నిచర్ అదేవిధంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఖాళీ స్థలము మరియు గదులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి కార్యాలయ ఉపసంచాలకులు సీ.జే.వసంత్ కుమార్,కార్యాలయం సూపర్డెంట్ మిర్ గాలిబ్ అలీ,డి.ఆర్.డి అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ప్రజావాణికి 31 వినతులు



**నాగర్ కర్నూల్ : జనవరి 05 ప్రజా జ్యోతి**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణికివచ్చినఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను సోమవారం అదనపు కలెక్టర్ పి.అమరేందర్ స్వీకరించారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31వచ్చాయని,వివిధ శాఖల పరిధిలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్,వివిధ విభాగాల సుపరిండెంట్లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారులను కలిసిన సర్పంచ్, ఉపసర్పంచ్

చిన్నంబావి జనవరి 5 (ప్రజాజ్యోతి)చిన్నంబావి మండలశీ ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ అదేవిధంగా తహశీల్దార్ శ్రీనివాస్ ని కలిసిన చిన్నమారు గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి బాధ్యతయుత సహకారం అందించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్.ఉప సర్పంచ్ వార్డు నెంబర్స్ లకు అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శివరాం రెడ్డి, వార్డు మెంబర్ కళావతి, గొల్ల మద్దిలేటి, మద్దూరి రాజు, మద్దూరి చిన్న రాముడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం

**సహా ఇతర నీటి పారుదల ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలు సాంకేతిక లోపాలు ఎక్కడ బయటపడతాయోననే భయంతోనే అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ బహిష్కరణ**

**రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పెన్షన్లను పెంచేందుకు కసరత్తు చేస్తుంది**





**కొల్లాపూర్ జనవరి 5 ప్రజా జ్యోతి**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై శాసనసభలో చర్చిద్దాం సభకు రండి అని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించినా బీఆర్ఎస్ నేతలు పారిపోవడం వారి పలాయనవాదానికి నిదర్శనం మైక్ ఇవ్వడం లేదని హరీష్ రావు ఇతర బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌పై నెపం మోపడం హాస్యాస్పదం. సభలో చర్చలో పాల్గొంటే కదా మైక్ ఇచ్చేది? సభకే రాకుండా గొంతు నొక్కుతున్నారని చెప్పడం విడ్డూరంగా ఉంది.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో జరిగిన భారీ తప్పిదాలు నిధుల మళ్లింపు కృష్ణా నదీ జలాల కేటాయింపులో తెలంగాణకు జరిగిన అన్యాయంపై సమాధానం చెప్పుకోలేకనే బీఆర్ఎస్ బహిష్కరణ డ్రామా ఆడుతోంది. పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఫ్రంట్ మీడియా ప్రజా జ్యోతి రిపోర్టర్ గోవిందుతో ఇంటర్వ్యూ లో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డిసి రవికుమార్.మాట్లాడుతూప్రాజెక్టుల పేరుతో జరిగిన ధన దోపిడీని ప్రజలకు వివరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటే చర్చ నుంచి తప్పించుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందిబీఆర్ఎస్ హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఎలా కాలరాశారో ఒకసారి గుర్తు చేసుకోవాలి 2018లో గవర్నర్ ప్రసంగం సమయంలో నిరసన తెలిపారనే సాకుతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంపత్ కుమార్‌ల సభ్యత్వాన్ని అన్యాయంగా రద్దు చేశారు జానారెడ్డి సహా 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బడ్జెట్ సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన చరిత్రబీఆర్ఎస్‌ది.అలాంటి వారు నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటుపాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారు పనులు పూర్తి కాకుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని గొప్పలు చెప్పుకున్నారు భీమా నెట్టెంపాడు కోయిల్ సాగర్ కల్వకుర్తి డిండి గట్టు వంటి ఏ ఒక్క ప్రాజెక్టును వారు పూర్తి చేయలేదు.మరోసారి సెంటిమెంట్‌ను రగిల్చి రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ చూస్తోంది కానీ ప్రజలు అమాయకులు కారు ఇప్పటికే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సర్పంచ్ ఎన్నికల్లోనూ వారిని తిరస్కరించారు



మీరు సభను బహిష్కరిస్తే ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా బహిష్కరిస్తారని హెచ్చరించారు బీఆర్ఎస్ నేతలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే సభకు వచ్చి ప్రాజెక్టులపై చర్చలో పాల్గొనాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో దివ్యాంగుల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు త్వరలోనే ఆసరా పెన్షన్లు పెంపు ఉంటుందని మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి ప్రకటించబోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డిసి రవికుమార్ ఫ్రంట్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 44 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు ఎన్నికల హామీ ప్రకారం వృద్ధులు ఇతరులకు ఇచ్చే రూ.2.016 పెన్షన్లను రూ.4.000కు. అలాగే దివ్యాంగులకు ఇచ్చే రూ.4.016 పెన్షన్లను రూ.6.000కు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది పెన్షన్లతోపాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలో ఉచితంగా సహాయక పరికరాల పంపిణీ వంటి కీలక నిర్ణయాలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని డిష్ రవి కుమార్ మాట్లాడారు.

## హత్యకు గురైన యువకుడు

**-రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉంది**

**-హత్యకు గురైన యువకుడి భౌతికకాయాన్ని సందర్శించిన బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 05**

:హత్యకు గురైన యువకుడు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం గట్టు మండలం మాచర్ల గ్రామ శివారు ఫారెస్ట్ లో బల్గెర గ్రామానికి చెందిన ఖయాన్ దారుణ హత్యకు గురై మృతి చెందాడు అట్టి విషయం తెలుసుకొన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు సంఘటన స్థలానికి వెళ్లి భౌతికకాయానికి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..హత్య కేసును ముమ్మరంగా దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షంచాలని స్థానిక సీఐ,ఎస్ఐ ని బాసు హనుమంత నాయుడు కోరారు అంతేకాకుండాకాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రానికి హెూంమంత్రి లేకపోవడంతో శాంతిభద్రతలు అద్వానంగా మారాయని బాసు హనుమంతు నాయుడు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకే చెందిన సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొనడం ప్రభుత్వ పాలన దయనీయ స్థితికి నిదర్శనమన్నారు.



తక్షణమే హెూంమంత్రిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డిని హనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. వీరి వెంట,బల్గెర సర్పంచ్ సాకి డేవిడ్,నూర్ పాషా,బాసు గోపాల్,సామెలు,లోకేష్,రాజు,వీరేష్,నాగేష్,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు.

## ప్రతి నెల మొదటి బుధవారం దివ్యాంగులు వయోవృద్ధుల కోసం ప్రత్యేక ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రకటన**

మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సౌకర్యార్థం ప్రతి నెల మొదటి బుధవారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులకు అవసరమైన సేవలను ఒకే వేదికపై అందించేందుకు ఈ ప్రత్యేక ప్రజావాణి చేపట్టినట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు కార్యక్రమం నిర్వహించబడనుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## చిన్నమారురు సర్పంచ్, ఉప సర్పంచ్ ను సన్మానం చేసిన గ్రామ ఉపాధ్యాయులు

**- ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, అయ్యా**





**చిన్నంబావి,జనవరి 5 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారురు గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష, మరియు వార్డు మెంబర్లు మరియు గ్రామ ప్రజలు గ్రామంలోని పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. స్కూలు విద్యార్థులకు అందిస్తున్నటువంటి మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. స్కూలు పరిసరాల పరిశుభ్రతపై స్కూల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్లోని పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై, గర్భిణీలకు, బాలింతలకు ఇస్తున్న ఆహారంపై అడిగి వివరాలు తెలుసుకున్నారు. అంగన్వాడి సెంటర్లోని మరియు స్కూలు సమస్యలపై ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలను తక్షణమే అధికారులు దృష్టికి తీసుకుపోయి పరిశీలన చేసి పరిష్కారం చేసే దిశగా ముందుకు తీసుకు వెళ్తామని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు తెలియజేశారు. స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామాన నూతన సర్పంచ్ ను, ఉప సర్పంచ్ కు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శివరాం రెడ్డి, వార్డు మెంబర్ కళావతి, గొల్ల మద్దిలేటి, మద్దూరి రాజు, మద్దూరి చిన్న రాముడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాలో తప్పులకు తావులేదు

**- అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన, జనవరి 10న తుది జాబితా**

**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాబోయే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ విజయేంద్ర బోయి సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వారీగా జనవరి 1న ఓటర్ ముసాయిదా జాబితా ప్రచురించగా, జనవరి 8 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు అధికారులు వివరించారు. అందిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన అనంతరం జనవరి 10న తుది ఓటర్ జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 135 ఫిర్యాదులు, అభ్యంతరాలు అందినట్టు సమీక్ష సమావేశంలో వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని, తుది జాబితాలో తప్పులకు తావులేకుండా ఖచ్చితత్వంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ రాజన్న, సహాయ సిటీ ప్లానర్ కర్నాకర్ గౌడ్, జోష్నా దేవి, రెవెన్యూ అధికారి ఖాజా, యాదయ్య, మేనేజర్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.



# సమస్యలకే పరిష్కారాలు చూపిన విద్యార్థులు నిజమైన విజేతలు!

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- సైన్స్‌తో సమాజ సమస్యలకు పరిష్కారాలు సూచించిన చిన్న శాస్త్రవేత్తలు**





ఇన్‌స్పైర్ మనక్ ఉ విజ్ఞాన ప్రదర్శనలు సృజనాత్మకతకు వేదికలు : డీఈఓ ప్రవీణ్ కుమార్

**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా కేంద్రంలోని ఫాతిమా పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు తమ మేధస్సుతో నిత్యజీవిత సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రసంశించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన ప్రతి ప్రాజెక్ట్ సమాజ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సృజనాత్మక ఆలోచనలతో రూపొందించబడిందని, అవన్నీ 'బెస్ట్ ప్రాజెక్టులు'గా నిలిచాయని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానం వరకు మాత్రమే పరిమితం కాకుండా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతున్న విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయమని అన్నారు.రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వయోవృద్ధుల అవసరాలు, వర్షాకాలంలో మ్యాన్ హెూల్స్ కారణంగా జరిగే ప్రమాదాల నివారణ కోసం రూపొందించిన మోడల్స్ సామాజిక స్పృహకు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఆలోచనలను వివిధ ప్రభుత్వ శాఖలు పరిశీలించి, తగిన చోట అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీస్తున్న సైన్స్ ఉపాధ్యాయుల కృషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.
విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చాటుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనక్ మరియు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతకు నిలువుటద్దంలా నిలిచాయని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. విజ్ఞాన ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొత్తం 244 ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులు ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.వివిధ పాఠశాలల విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అద్భుతమైన ప్రయోగాలు ప్రదర్శించారని, సైన్స్‌పై ఆసక్తి పెంపొందించడంలో ఇటువంటి ప్రదర్శనలు కీలకమని అన్నారు.

**2000 మందికి పైగా సందర్శకులు**

ప్రదర్శనను తిలకించడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 2,000 మందికి పైగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన మోడల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి ఎండి శంషీర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఇంటర్ క్లబ్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలు

**-మెడల్స్ సాధించిన జిల్లా విద్యార్థులు**
**-అభిందించిన జిల్లా అధ్యక్షుడు తెప్ప శ్రీనివాస్**
**-భారీగా పాల్గొన్న వివిధ జిల్లాల తైక్వాండో విద్యార్థులు**

**నాగర్ కర్నూల్: జనవరి 05ప్రజా జ్యోతి**

రాష్ట్ర స్థాయి 2026 ఆల్ ఇంటర్ క్లబ్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలను మహేశ్వరంలో ఘనంగానిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాలనుండితైక్వాండో విద్యార్థులు భారీగా తరలి వచ్చారు. ఈ పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులుప్రతభ చాటారు. పుంసే పుంసే విభాగంలో సబ్ జూనియర్,క్యాడిట్,జూనియర్ కేటగిల్లో 5 గోల్డ్ మెడల్స్,7 సిల్వర్ మెడల్స్,11 బ్రాంజ్ మెడల్స్సాధించారు. తమ ప్రతిభతో మెడల్స్ సాధించిన విద్యార్థులకు తైక్వాండో చైర్మన్ స్వప్నరెడ్డి మెడల్స్‌తో పాటు ధ్రువపత్రాలను అందజేసారు. మాస్టర్ వంశీకృష్ణ,రాకేష్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనపర్చిమెడల్స్ సాధించిన విద్యార్థులను జిల్లా తైక్వాండో అధ్యక్షుడు లయన్ డాక్టర్. తెప్ప శ్రీనివాస్అభినందించారు. జనరల్ సెక్రటరీ రవికుమార్,ట్రెజరర్ స్వాతి విద్యార్థులకు,తల్లిదండ్రులుకు అభినందనలు తెలిపారు.



# నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని పరిశీలించిన డీఎస్పీ

**-పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు,**

**చిన్నంబావి,జనవరి 5 (ప్రజాజ్యోతి)**

సొంత భవనాల్లోకి ప్రభుత్వ కార్యాలయాలుఅద్దె భారం తగ్గించేందుకు ప్రభుత్వ చర్యలు
ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో కాకుండా సొంత ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగనున్నాయి. అద్దె భవనాల్లో పనిచేస్తున్న కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అద్దె చెల్లింపుల వల్ల ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు,వినియోగంలో లేని ప్రభుత్వ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావడమే ఈ నిర్ణయానికి ప్రధాన లక్ష్యంగా ఉంది. ఈ మేరకు జిల్లాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల పూర్తి వివరాలను పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లా యంత్రాంగం సమాచార సేకరణలో నిమగ్నమైంది. ఇప్పటికే పలు కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోకి మార్చే అవకాశాలపై అధికారులు సమీక్ష చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పోలీస్‌స్టేషన్ భవనాన్ని వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వనపర్తి సీఐ కృష్ణ, చిన్నంబావి ఎస్ఐ నాగరాజు ఆయన వెంట ఉన్నారు. ప్రతిపాదిత పోలీస్‌స్టేషన్ భవనానికి సంబంధించిన వసతులు,అనుకూలతలను అధికారులు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నంబావి నుంచి పోలీస్‌స్టేషన్ భవనం నిర్మించనున్న ప్రదేశానికి ఉన్న దూరం ఎంత అన్న విషయంపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా భవనం ఉండాలన్న అంశంపై అధికారులతో చర్చించారు. నూతన పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో పరిసర గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత పటిష్టమవుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ లక్ష్మయ్య, ఉప సర్పంచ్ ఎం నరేష్ యాదవ్, ఓబుల్ రెడ్డి తదితరులు ఉన్నారు



# ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు

**- కార్పొరేషన్ గెలుపే లక్ష్యం,**
**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**




**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లలో నాయకులు, కార్యకర్తలు పర్యటించాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా సమిష్టిగా పనిచేయాలని కోరారు. టిక్కెట్ల ఎంపిక కోసం సర్వేలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో పది డివిజన్లకు ఇద్దరి చొప్పున కోఆర్డినేటర్లను నియమించామని తెలిపారు. 1 నుంచి 10 డివిజన్లకు బెక్కరి అనితరెడ్డి, ప్రవీణ్, 11 నుంచి 20కు అవేజ్ అహ్మద్, నాగరాజు, 21 నుంచి 30కు పయాజ్, అబ్రార్, 31 నుంచి 40కు అజ్మత్ అలీ, ఎం.డి. ఆక్బర్, 41 నుంచి 50కు రాములు యాదవ్, మల్లేష్ యాదవ్, 51 నుంచి 60 డివిజన్లకు సాయిబాబా, బాలస్వామి కోఆర్డినేటర్లుగా బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు. పోటీలో నిలబడదలచిన వారు తమ బయోడేటాను ఆయా డివిజన్ల కోఆర్డినేటర్లకు అందజేయాలని సూచించారు. టీజీఎంఎఫ్‌సి చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే జరిగాయని అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ హయాంలో బైపాస్ రోడ్డు, తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేశారు. గత పదేళ్లలో మునుపటి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ఏమి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పట్టణానికి రింగ్ రోడ్డు, మరో బైపాస్ రోడ్డును తీసుకువచ్చినట్లు తెలిపారు.

**పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత**

డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ టిక్కెట్ల కోసం పారదర్శక సర్వేలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ జెండా మోసిన వారికి తగిన ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. సర్వేలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ పార్టీ కోసం కృషి చేసిన వారిని కూడా ముందుకు తీసుకువచ్చే అవకాశముంటుందని స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అపోహలు ఉన్నా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలోనే సంప్రదించాలని సూచించారు. అనంతరం కార్యాలయంలో పలువురు నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 40వ డివిజన్ క్రిస్టియన్ కాలనీ నుండి సీ.బీ శ్రీ పూజిత దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, నాయకులు వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, ఎం. సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి, మక్సూద్, అవేజ్, చంద్రకుమార్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**
**- ప్రజావాణికి 90 ఫిర్యాదులు**
**- అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా సత్వర పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచనలు**



**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ మీటింగ్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 90 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్‌పీ సీఈఓ వెంకట రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు, ఆర్‌డీఓ నవీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 98 జీవో నిర్వాసితుల జీవితాల్లో మళ్లీ ఆశలు చిగురించాయి

**మూడు జిల్లాల శ్రీశైలం నిర్వాసితుల గురించి అసెంబ్లీలో మాట్లాడిన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**కొల్లాపూర్ జనవరి 5 ప్రజా జ్యోతి**
పెంట్లవెల్లి మండలంలో ఉన్న గ్రామాల శ్రీశైల నిర్వాసితుల 98 జీవో సమస్య పైన అసెంబ్లీలో లేవదీసి మాట్లాడిన మహానుభావుడు
వనపర్తి ఎమ్మెల్యే అయినటువంటి తూడుకుర్తి మెగారెడ్డికి 98 జీవో నిర్వాసితులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ. మా 98 జీవో సమస్యను అసెంబ్లీలో మాట్లాడిన తోడుకుర్తి మేఘ రెడ్డి ఎమ్మెల్యేకు శ్రీశైల నిర్వాసితులమందరం శతకోటి వందనాలు సమర్పించు కుంటున్నాము. 8 మంది ముఖ్యమంత్రులు మారిన 8 మంది ఎమ్మెల్యేలు మారిన శ్రీశైలం నిర్వాసిత బాధితుల బతుకుల గురించి ఏనాడైనా అసెంబ్లీలో మాట్లాడిన చరిత్ర లేదు. గడిచిన 40 సంవత్సరాల లో ఒక్క రోజైనా అసెంబ్లీలో మాట్లాడిన మహానుభావుడు లేడు. అనంతరంపెంట్లవెల్లి మండలలో ఉన్న గ్రామాల శ్రీశైలం నిర్వాసితులు మరియు



మూడు జిల్లాల అభ్యర్థుల తరపున 98 జీవో గురించి అసెంబ్లీలో మాట్లాడినందుకు తోడుకుర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి ధన్యవాదములు తెలుపుకున్న 98. జీవో బాధితులు.

## తల్లి అదృశ్యం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన కుమార్తె**



**చిన్నంబావి, జనవరి 5: (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండల పరిధిలోని బ్కెం గ్రామానికి చెందిన గుంటి రాధా (భర్త: లేట్ కృష్ణయ్య) అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనపై ఆమె కుమార్తె గుంటి మేఘన (18) పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారరౌబ్కెం గ్రామానికి చెందిన గుంటి రాధా 01-01-2026 ఉదయం సుమారు 8 గంటల సమయంలో "బీచ్‌పల్లి వెళ్తున్నాను" అని ఇంటి పక్కవారికి చెప్పి ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదని తెలిపింది. అదే రోజు నుంచి ఆమె ఫోన్‌కు పలుమార్లు కాల్ చేసినా స్పందన లేదని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కుమార్తె మేఘన వనపర్తి స్కాలర్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ ఉండగా, 04-01-2026 మధ్యాహ్నం 2 గంటల సమయంలో వనపర్తికి నుంచి బ్కెం చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదని తెలిపింది. ఇటీవల గుంటి రాధా ఫోన్‌కు 7569697112 నంబర్ నుంచి తరచూ కాల్స్ వచ్చేవని, ఆ నంబర్ అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన మౌలాలి అనే వ్యక్తిదని, అతనిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుంటి రాధా ఇంటి నుంచి వెళ్లిన సమయంలో గులాబీ రంగు చీర ధరించి ఉండగా, ఆమె ఎత్తు సుమారు 5.3 అడుగులు, తెలుపు రంగు కలిగి ఉన్నారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. గుంటి రాధా ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## పోటీచేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల లెక్కలు సమర్పించాలి

చిన్నంబావి, జనవరి 5 (ప్రజా జ్యోతి) చిన్నంబావి మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల లెక్కలను తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని మండల ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ సూచించారు. సెక్షన్,23 ప్రకారం సర్పంచ్ గుర్తులు వచ్చిన తేదీ నుంచి డిసెంబర్ 18 వరకు జరిగిన ఎన్నికల వ్యాయాలకు సంబంధించిన బిల్లులు, స్లిప్పులు సమర్పించాలన్నారు. గెలిచినవారు, ఓడినవారు అన్న తేడా లేకుండా అన్ని సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను జనవరి 9వ తేదీలోపు అందజేయాలని తెలిపారు. ఓటర్ జాబితా ప్రకారం సర్పంచ్ అభ్యర్థులు గరిష్టంగా రూ.1.50 లక్షలు, వార్డు సభ్యులు రూ.30 వేల వరకు చేసిన ఖర్చుల బిల్లులను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఖర్చుల లెక్కలు సమర్పించని అభ్యర్థులను మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా డిస్క్వాలిఫై చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 9న ఎన్నికల వ్యయ పరిశీలకులు తనిఖీకి రానున్నందున, అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలతో పాటు బ్యాంక్ స్టేట్‌మెంట్ జిరాక్స్‌ను ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసిన బ్యాంక్ మేనేజర్ రవి



**కొల్లాపూర్ జనవరి 5 ప్రజా జ్యోతి**
కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కనెమోని కురువమ్మ అనారోగ్యంతో మృతి చెందింది వారికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రేమద్దుల శాఖలో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రూ.436/-బ్యాంకులో బాధితులు చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకున్న చనిపోయిన భర్త కాటన్ నారాయణకు సోమవారము రోజు రాజాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ రవి గ్రామ సర్పంచ్ ఎం.ప్రభాకర్ లు మృతి చెందిన భర్త కనెమోని నారాయణకు 02 లక్షల చెక్కును మేనేజర్ రవి అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ. డిజిటల్ లావాదేవీల గురించి,పీఎంజెడివై సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలకు ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకుంటే కుటుంబానికి,పిల్లల భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. అనంతరం కళాజాత బృందం బ్యాంకు సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి విష్ణు,మాజీ సర్పంచ్ బాలమని యేసు,
బ్యాంక్ సిబ్బంది హరి ప్రసాద్,బ్యాంకు మిత్ర కోట్ల చంద్రకళ, ఈజీఎస్ సత్యనారాయణ,చెంది వెంకటయ్య, రామాంజి తదితర ప్రజలు పాల్గొన్నారు.

## "ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారానికి ముందడుగు

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ భరోసా**

**మహబూబ్‌నగర్ జనవరి 05 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ తన చాంబర్లో ట్రాన్స్‌జెండర్‌లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్‌లు కొత్త ఆధార్ కార్డుల జారీ, ఆధార్‌లో లింగం మరియు ఫోటో సవరణలు, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద గృహ సౌకర్యం కల్పించడం, అలాగే వారికి ప్రత్యేకంగా సమాధి స్థలం కేటాయింపు వంటి విషయాలను అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ ఉంచిన ప్రతి అభ్యర్థనను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని, ముఖ్యమైన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీస్తుళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మధుసూదన్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ అధికారి జరీనా, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

